
అల్వాల్‌లో మాట్లాడుతున్న కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి


గౌతంనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్


బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నేత మండలి చిన్నా యాదవ్, టీడీపీ నేత బత్తిని నర్సింహగౌడ్


గౌతంనగర్‌లో ప్రచారంలో మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి

కాంగ్రెస్, బీజేపీల హామీలను ప్రజలు నమ్మరు

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్/గౌతంనగర్: కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మేనిఫెస్టో హామీలను ప్రజలు నమ్మరని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని దయానంద్‌నగర్, ఉత్తంనగర్ తదితర ప్రాంతాల్లో ఆమె మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వెంకటరమణ(రాఘవణ్), నాయకులు మేకల రాముయాదవ్, వేణునాయుడు, జస్పిర్‌సింగ్, నగేష్‌గౌడ్, మల్లేష్ యాదవ్, భిక్షపతి, వీరేశం, శ్రీనివాసచారి, ఏడుకొండు, దత్తత్రేయ, వాసు, బాచు, అనిత తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో..

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె అల్వాల్ డివిజన్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం చింతల రెసిడెన్సి అపార్ట్‌మెట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చింతల శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్, మల్లారెడ్డి, ఉదయ్, భాస్కర్, లక్ష్మయ్య, జోజిరెడ్డి, శ్రీధర్, రఘు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


వెంకటాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం


మల్కాజిగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న మండలి చిన్నాయాదవ్

వెంకటాపురంలో..

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు వెంకటాపురంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు కోరారు. నాయకులు అనిల్‌కిషోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్జాల్‌గూడలో ర్యాలీ..

మల్కాజిగిరికి చెందిన బీజేపీ నాయకులు మండలి చిన్నా యాదవ్ బీఆర్ఎస్‌లో చేరుతున్న సందర్భంగా ఆదివారం మిర్జాల్‌గూడ చౌరస్తా నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

మల్కాజిగిరి: మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరికి చెందిన బీజేపీ నేత మండలి చిన్నాయాదవ్, టీడీపీకి చెందిన బత్తిని నర్సింహగౌడ్ వారి అనుచరులతో భారీ ఎత్తున సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయియాదవ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు మేకల సునీత రాముయాదవ్, ఏకే.మురుగేష్, మల్కాజిగిరి సర్కిల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, నాయకులు మేకల రాముయాదవ్, వెంకన్న, వీరేశం యాదవ్, మురళీధరన్, జీకే.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దాం



బోడుప్పల్: కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా కృషి మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ గెలుపు కోసం కృషి చేద్దామని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహరెడ్డి అన్నారు. బోడుప్పల్ 14వ డివిజన్‌లోని సాయినగర్ కాలనీలో మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మితో కలిసి ఆదివారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాపోలు రాములు, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, నేతలు అబ్రహం లింకన్, చెంచల నర్సింగ్‌రావు, సీతారామరాజు, ఎండి అఫ్జల్ కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

బోడుప్పల్: ద్వారకానగర్ బుడగ జంగాల కాలనీకి చెందిన పలువురు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహరెడ్డి, కార్పొరేటర్లు రాసాల వెంకటేశ్‌యాదవ్, తోటకూర అజయ్‌యాదవ్, బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, సీనియర్ నాయకులు రాపోలు రాములు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. చేరిన వారిలో కాలనీ అధ్యక్షులు రోశయ్య, కాలనీవాసులు పెద్ద ఎత్తున చేరారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం



బోడుప్పల్: రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి గెలుపు ఖాయమని మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్ బీజేపీ కార్పొరేటర్ కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయన అనుచరులతో కలిసి ఆదివారం మంత్రి చామకూర మల్లారెడ్డి సముక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, ఆ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తున్నాయన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మేయర్లు సామల బుచ్చిరెడ్డి, జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు కొత్త చందర్‌గౌడ్, సీసా వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్తీక మాస ప్రత్యేక సర్వీసులు

కాప్రా: కార్తీక మాసం సందర్భంగా భక్తులు పుణ్యక్షేత్రాల సందర్శన సౌకర్యార్థం కుషాయిగూడ ఆర్టీసీ డిపో తరఫున ప్రత్యేక సర్వీసులను ఆదివారం ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. డిసెంబర్ 18 వరకు కార్తీక దర్శిని 1, 2 ప్రత్యేక సర్వీసులు ప్రతి శని, ఆది, సోమవారాల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కార్తీక దర్శిని-1 ముచ్చింతల్, కొత్తూరు ఆనందపద్మనాభ ఆలయం, షాద్‌నగర్ రామేశ్వర ఆలయం, వెండికొండ సిద్ధలింగేశ్వర ఆలయం, కార్తీక దర్శిని-2 చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అలియాబాద్ రత్నాలయం, మేడ్చల్ బద్రీనాథ్ ఆలయం, వర్గల్ సరస్వతీ ఆలయం, కొమరవెల్లి మల్లన్నస్వామి ఆలయం, కొండపోచమ్మ ఆలయం, కీసర గుట్టకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. దర్శిని-1లో పెద్దలకు రూ.600, పిల్లలకు రూ.400, దర్శిని-2లో పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.300. వివరాలకు ఫోన్: 99592 26145, 83339 75940.

బీజేపీకి అడుగడుగునా నీరాజనం


ఉప్పల్ లక్ష్మీనారాయణ కాలనీలో ప్రచారం


బీజేపీకి ఓటు అడుగుతున్న రవీంద్రసాగర్

ఉప్పల్: ఉప్పల్‌లో బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ కాలనీలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఉప్పల్‌లో నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభం కావాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభ్యర్థి ప్రభాకర్‌కు మద్దతుగా బస్తీ వాసులంతా అండగా ఉన్నారన్నారు. తిరిగి ఉప్పల్‌లో ఎగిరేది బీజేపీ జెండానే అన్నారు. శక్తికేంద్రం ఇన్‌చార్జి బసవరాజ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, సింగారం కార్తీక్, గొరిగె వెంకటేష్, వర్కల రాజేందర్, రమేష్ పాల్గొన్నారు.

మోదీ పథకాలతో ప్రభాకర్ విజయం

మల్లాపూర్: ప్రధాని నరేంద్రమోదీ అందించిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కానుందని ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ ఎంబీసీ చైర్మన్ సంగిశెట్టి రవీంద్రసాగర్ అన్నారు. ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మద్దతుగా రవీంద్రసాగర్ ఆధ్వర్యంలో ఆదివారం మల్లాపూర్‌లో గడపగడపకూ తిరిగి ప్రచారం చేశారు.

అశోక్‌నగర్‌లో ప్రచారం..

అశోక్‌నగర్, నెహ్రూనగర్, మల్లాపూర్‌లో ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు. మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, మాజీ అధ్యక్షులు ఆలేటి శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌గౌడ్, దొడ్డి యాదగిరి, ఆంజనేయులు, నరసింహ, రాంచందర్, పవన్, సబిత, లక్ష్మి, గణేష్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

23న ఉద్యమకారుల మద్దతు ప్రకటిస్తాం


టీయూ జేఏసీ సమావేశంలో మాట్లాడుతున్న నల్లారాధకృష్ణ

మల్లాపూర్: తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ సమావేశాన్ని నాచారం టీయూజేఏసీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా టీయూజేఏసీ ఉప్పల్ నియోజకవర్గ చైర్మన్ నల్లా రాధకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేం కోసం ఏ పార్టీ మ్యానిఫెస్టో అనుకూలంగా ఉందో చూసి వారికి 23వ తేదీన మద్దతు ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు కనుకుంట్ల విజయ్‌కుమార్, వినోద్‌కుమార్, కరుణాసాగర్ బాలజీనాయక్, శివ, పద్మారావు ముదిరాజ్, క్రిష్ణ, మధు, సతీష్, లింగస్వామి, నజీర్, అశోక్ కుమార్, చిన్నరాములు తదితరులు పాల్గొన్నారు.




ఉప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆదివారం ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో ఆటవిడుపుగా వాకర్లను, షెటిల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్‌ను కలిసి ఓటు అభ్యర్థించారు. ఒక్క అవకాశం కల్పించాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఉప్పల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో తెల్కల మోహన్‌రెడ్డి, రామకృష్ణ, దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే..

మల్లాపూర్: ప్రస్తుత ఎన్నికల్లో రాష్ట్రంలోని 80 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వరెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్‌లోని హోసన్నా చర్చిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండూ ఒక్కటేనన్నారు. వారికి ఓటు వేస్తే వృథా అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్‌తోనే ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ నేతలు నెమలి అనిల్‌కుమార్, బెల్లం శ్రీనువాస్, కప్పెర సాయిగౌడ్, బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్‌దే విజయం

రామంతాపూర్: రామంతాపూర్‌లోని కేసీఆర్‌నగర్ సాయికృష్ణనగర్, బాలకృష్ణనగర్‌లలో ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి కార్యకర్తలు కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించకుండా బీఆర్ఎస్ ఎన్నో కుట్రలు చేస్తోందని, అవన్నీ ప్రజలు గుర్తిస్తున్నారని, ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుంచి స్పందన లభిస్తోందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సైదయ్య యాదవ్‌తో పాటు ఇతర కార్యకర్తలు నేతలు పాల్గొన్నారు.

సుస్థిర పాలన అందించేది కాంగ్రెస్

మల్లాపూర్: బీఆర్ఎస్ పాలనలో అన్ని రైతు, దళిత, బీసీ బంధుల వంటి పథకాలన్నీ రాబంధుల పాలు అయ్యాయని, సుస్థిర పాలన అందించే కాంగ్రెస్‌కు పట్టం కడదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం చేసి, హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు దామోదర్‌రెడ్డి, శంకర్‌రావు, ధర్మేంద్ర, సత్యప్రసాద్ లక్ష్మీనారాయణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలనీలను చుట్టేస్తున్న కాంగ్రెస్

కాప్రా: ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా సర్కిల్లోని వివిధ కాలనీలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి చుట్టేస్తున్నారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించిన ఆయన ఇంటింటికీ తిరుగుతూ తనను ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని అభివృద్ధి, సంక్షేమం అంటే ఏంటో చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో హోసన్నా మందిరంలో మాట్లాడుతున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి


కేసీఆర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి


ప్రచారంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.బోస్


ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం


మీర్‌పేట-హెచ్‌బీకాలనీలో ప్రచారం చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి


మాట్లాడుతున్న రావుల శ్రీధర్‌రెడ్డి

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మీర్‌పేట-హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌లో ప్రచారం నిర్వహించి కాలనీ కమ్యూనిటీ హాలులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షకార్యదర్శులు చెమ్మ సాయికుమార్, ఐలయ్య, సభ్యులు సత్యనారాయణ, కృష్ణమూర్తి, రాజేశ్వర్, శ్రీనివాస్, వెంకటేష్, విజయ్, ప్రవీణ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే మునుగుతాం

మల్లాపూర్: గతంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ నమ్మితే నిండా మునుగుతామని రాష్ట్ర హోంమంత్రి మహముద్ అలీ అన్నారు. ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం సమావేశం మల్లాపూర్‌లోని స్వాగత్ కన్వెన్షన్‌లో ఉప్పల్ ముస్లిం మైనార్టీ చైర్మన్ బద్రుద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు. మహముద్ అలీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీఉల్ల ఖాన్, రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, ప్రభుదాస్, ఆశ్రూ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మేనిఫెస్టో అబద్ధాల పుట్ట

రామంతాపూర్: సీనియర్ బీఆర్ఎస్ నేత సర్వబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఓల్డ్ రామంతాపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశానికి ఉప్పల్ నియోజకరవ్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ విడుదల చేసి 25 అంశాల మేనిఫెస్టో అంతా అంతా బోగస్ అని, ఈ మేనిఫెస్టోలో అమలుకు వీలుకాని హామీలను గుర్తించి ప్రజలను అయోమయానికి గురిచేసేలా ఉందని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల గిమ్మిక్కుల్లో భాగంగా సాధ్యం కాని హామీలను మేనిఫెస్టోలో గుప్పించడం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి తగదని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న పలు పథకాలను పేర్లు మార్చి బీజేపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు తమ మేనిఫెస్టోలో చేర్చారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గురించి మాట్లాడే అర్హత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు లేదన్నారు. సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు, సర్వబాబు యాదవ్, శ్రీకాంత్‌గౌడ్, మహ్మద్ ముస్తాక్, సంధ్యారాణి, పోసాని పవన్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉంటాం

పరిధిలోని శ్రీనివాసపురం గుప్తా గార్డెన్ గేటెడ్ కమ్యూనిటీవాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విజయం సాధించిన తర్వాత అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. కాలనీ అధ్యక్షుడు శివాజీ, డాక్టర్ బీవీ చారి, పసుల ప్రభాకర్‌రెడ్డి, సంజయ్ జైన్, మార్వాడి సంఘం అధ్యక్షులు జయప్రకాష్, ఉపేందర్, శేఖర్, అనంతరెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

గెలిపించండి.. అభివృద్ధి చేస్తాడు..

మల్లాపూర్: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించండి ఉప్పల్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాడని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. నాచారంలో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అనుముల విజయ లతారెడ్డి, ప్రీతిరెడ్డి పాల్గొన్నారు.

ఓల్డ్ మల్లాపూర్‌లో..

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో జోరుగా ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత పీఆర్.ప్రవీణ్, నాని, రాజు, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మహమూద్ అలీ


కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు


నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్